పెండ్లి ఆభరణాలు

అందమైనవి, ఆకర్షణీయమైనవి

అత్యధిక శ్రేణిలో రాళ్ళుపొదిగిన గాజులు, పెండాంట్స్ గొలుసులు నెక్‌లెస్‌లు,

మీకు నచ్చే వాటిని ఎన్నుకోండి

మా గ్యారంటీని నమ్మండి

MUSADDILAL TIBARUMAL

JEWELLERS

BASHIRBAGH CROSS, HYD.29. PHONE: 32282

CHARKAMAN, HYD.2. PHONE: 41871

మేషం

(అశ్వని భరణి కృత్తిక 1; ఏప్రిల్ 15 నుండి మే 15 వరకు):-

మీ ఆర్థికస్థితి ఈవారంలో మీకు తప్పక సంతృప్తి నిస్తుంది. ఈ వారపు ప్రథమార్థంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది.

మీకుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేస్తూనే ఉంటుంది.

మీరీవారపు ప్రథమార్థంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు విజయవంతం కాగలవు.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2, మే 15 నుండి జూన్ 14 వరకు):-

మీకుటుంబ వాతావరణం ఈ వారంలంతా మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేస్తూనే ఉంటుంది. వారమధ్యంలో మీగృహానికి బంధువులు విచ్చేసారు.

మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలాభాగం విజయవంతం అవుతాయి. ఉన్నత స్థాయిగల మీమిత్రుల సహాయం లభిస్తుంది.

మీఆర్థిక స్థితి మీకు సంతృప్తిని అందజేస్తూనే ఉంటుంది. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి.



5-3-1972 నుండి 11-3-1972 వరకు

రచన:- ప్రొఫెసర్ మూర్తి ఎం. ఏ. మేనేజింగ్ డైరెక్టర్, ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ అష్ట్రాలజీ (రిజిష్టర్డు) చిక్కడపల్లి మెయిన్‌రోడ్- హైదరాబాద్-20

మిథునం

(మృగశిర 3,4, అర్ద్ర, పునర్వసు 1,2,3 జూన్ 15 నుండి జూలై 14వరకు)

ఈవారమధ్యంలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్నిఅయినా విజయవంతం కాగలవీలున్నది. కాని మీరు మీఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసియుంటుంది.

మీఆర్థిక స్థితినిగూర్చి మీరీవారంలో ఏమాత్రమూ చింతించవలసిన పనిలేదు. ఈవార మధ్యంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది.

మీకుటుంబ వాతావరణం కూడా ఈ వారంలో మీకు మనశ్శాంతినీయగలదిగానే ఉంటుంది.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష జూలై 15 నుండి ఆగస్టు 14 వరకు):-

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయ గల్గుతుంది. ఈరాంతంలో మాత్రమే మీ చేతికి కొంత డబ్బు అందుతుంది.

మీకుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీయగలదిగానే ఉంటుంది. కాని మీపిల్లల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం

మీరీవారాంతంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని మాత్రమే విజయవంతం కాగలవీలున్నది

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1; ఆగస్టు 15 నుండి సెప్టెంబరు 14 వరకు):-

మీకుటుంబవాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతిని చేకూర్చగలదిగానే ఉంటుంది. ద్వితీయార్థంలో మాత్రం మీపిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం.

మీరీవారారంభంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని మాత్రమే విజయవంతం కాగల్గుతాయి.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది.

కన్య

(ఉత్తర 2,3,4, హస్త చిత్త 1,2, సెప్టెంబరు 15 నుండి అక్టోబరు 14వరకు)

మీరీవారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని వారిమధ్యంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది. మిగతా దినాలు మీకంతగా అనుకూలం కాదు.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది.

ఈవారపు ఆద్యంతాలలో మీకుటుంబ మందలి వ్యక్తులతో తగాదాలు ఏర్పడకుండా జాగ్రత్త పడటం అవసరం.

తుల

(చిత్త 3,4, స్వాతి విశాఖ 1,2,3 అక్టోబరు 15 నుండి నవంబరు 14 వరకు)

ఈవారమంతా మీచేతికి ఏదోరీతిగా డబ్బుఅందుతూనే ఉన్నా అది ఎక్కువ మొత్తాలలో ఉండదు. ఖర్చులు మాత్రం చాలా హెచ్చుగానే ఉంటాయి.

మీకుటుంబ వాతావరణం ఈవారంలో సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది.

ఎంతో శ్రమమీదగాని మీకార్యక్రమాలలో విజయం సాధించే వీలుండదు.

వృశ్చికం

(విశాఖ 4 అనూరాధ, జ్యేష్ఠ నవంబరు 15 నుండి డిసెంబరు 14 వరకు):-

మీకుటుంబ వాతావరణం ఈ వార మధ్యంలో మాత్రమే మీకు మనశ్శాంతి నీయగల్గుతుంది. మిగతా దినాలలో మీరు మీ పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించటం అవసరం.

మీరీవారమధ్యంలో తలపెట్టుకున్నకార్యక్రమాలు మాత్రమే కొన్ని అయినా విజయవంతం కాగల్గుతాయి.

మీఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయ గల్గుతుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, 1, డిసెంబర్ 15 నుండి జనవరి 13 వరకు)

మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతంకాగల వీలున్నది. కాని మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషిచేయక తప్పదు.

మీ ఆర్థికస్థితి మీకీవారంలో సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది.

మీకుటుంబ వాతావరణం మీకు ఆనందోత్సాహాలను అందచేస్తుంది.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2 జనవరి 14 నుండి ఫిబ్రవరి 14 వరకు)

మీ ఆర్థిక స్థితి ఇదివరలోకంటె ఇప్పుడు మెరుగుగానే ఉంటుందని చెప్పవచ్చు. ఈ వారపు ప్రథమార్థంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది.

మీకుటుంబవాతావరణం మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేస్తుంది. వారాంతంలో మాత్రం మీ పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం.

మీరీవారపు ప్రథమార్థంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగలవు.

కుంభం

(ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 ఫిబ్రవరి 15 నుండి మార్చి 14 వరకు)

మీకుటుంబ వాతావరణం ఈవారంలో మీకెంతో ఆనందోత్సాహాలను అందజేయగల్గుతుంది. ఈవారపు ద్వితీయార్థంలో మీగృహంలో ఏవైనా శుభకార్యాలు జరిగే వీలున్నది.

మీ కార్యక్రమాలు చాలాభాగం విజయవంతమే అవుతాయి.

మీ ఆర్థికస్థితి కూడా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి, మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు):-

మీరీ వారాంతంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని మాత్రమే విజయవంతం కాగల్గుతాయి. మీరు మీఆశయ సిద్ధికై నిర్విరామంగా కృషిచేయవలసియుంటుంది.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది.

మీకుటుంబ వాతావరణం ఈ వారాంతంలో మాత్రమే మీకు ఉత్సాహాన్ని అందజేయగల్గుతుంది. మిగతా దినాలలో మీపిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం

మీ ప్రశ్నకు జవాబు

1. ఆర్. శివన్న, సికిందరాబాద్:-
మీడబ్బు ఖర్చుకాకుండా నిలువగా ఉండాలంటే మీచేతికి ఎంత డబ్బు అందినా దాన్ని వెంటనే మీ భార్య పేరట బ్యాంకులో వేయటం ఒక్కటే ఉచితమైన మార్గం ఈ సంవత్సరం మీకు కొన్ని శుభాలు చేకూరుతాయి.

2. పి రామస్వామి, సికిందరాబాద్:-
అడుగడుగునా అనుమానంతో వ్యవహరిస్తే జీవితంలో సాధించేదేమీ ఉండదు. ఆత్మవిశ్వాసమూ, కార్యదీక్ష అన్నిటా విజయాన్ని చేకూరుస్తాయి.

3. సి. హెచ్. అవర్గ పనపురం:- ఈ సంవత్సరం ఆఖరులోగా మీ అమ్మాయి వివాహం అవుతుంది.

ఆవిష్కరణము

నాం పల్లి బస్సుస్టాండు దగ్గర నిల్చున్నాను. ఎవరో నాచేతికొక కరపత్రం అందిచ్చారు. అందుకొన్నాను. "నేడు సాయంత్రం 5-30 గంటలకు ఫలానచోట, ఫలానవారి 'భారత భాగ్యచంద్రోదయం" అను కావ్యావిష్కరణ; ఫలాన ఫలానవారు ఉపన్యాసకులు ఫలానవారు అధ్యక్షులు ప్రారంభటల ... 6రే వెళ్ళాలనుకొన్నాను.

* * *

సభా మందిరం జనంతో కిటకిటలాడుతున్నది. ఇంకా ముఖ్య అతిథి రాలేదు. ఆయనకోసం జనం నిరీక్షిస్తున్నారు. కొందరు సిగరెట్లు కాలుస్తూ కాలంగడుపుతున్నారు. కొందరు తాంబూలములను నోటియందు పెరుపుతున్నారు మరి కొందరు చాపాసపు చేస్తున్నారు. 6-45 కావస్తున్నది. ఐనా ముఖ్య అతిథిరాలేదు. ఆంతేకద పర్యాద, గగా ఉన్నది. ఫొటోలు తీసేవారు తీస్తున్నారు.

ఇంతలో లధ్యక్షులవారు లేచి "నేడు మనము శ్రీయుత, రసమూర్తిగారు నామిత్రులు వ్రాసిన కావ్యావిష్కరణము జరుపుకొన బోవుచున్నాము. నన్ను ఈ సభకు అధ్యక్షత వహించవలసినదిగా మిత్రులు శ్రీయుత రసమూర్తిగారు కోరినారు. కాని "నేను ఎందులకోజంకి నేనెందుకండీ అధ్యక్షులు"గా అన్నారు వారు వినలేదు

నేను ఒప్పుకోక తప్పలేదు. కాని ఇట్టి మహోత్సవానికి అధ్యక్షత వహించుట నా పూర్వజన్మ సుకృతభాగ్యము. నేను శ్రీయుత రసమూర్తిగారిని చాలా కాలంగా ఎరుగుదును. వీరు వ్రాసిన ఎన్నో పద్యములను అప్పుడప్పుడు చూచిభాగ్యం నాకు గల్గినది. ఆ పరిచయమువలననే కావచ్చు నన్ను ఈ మహాసభకు అధ్యక్షుని చేసినారు.

నేనెంతో గర్విస్తున్నాను. ఎందుకంటే ఇట్టి కావ్యాలు అరుదు. ఇట్టి కావ్యమునకు నేను అధ్యక్షత వహించి ఆవిష్కరింపజేయుచున్నాను. ఇట్టి కావ్యాలు ఇంకా రావాలి. అని నేను కోరుతున్నాను. ఇప్పుడు మన శ్రీయుత పరాహశ్రీగారు ప్రారంభోపన్యాసమిస్తారు. అని కూర్చున్నారు.

పరాహశ్రీగారు మైకుముందుకు వచ్చి గొంతు సవరించుకొని, కళ్ళజోడు తీసి ఒకసారి ధోతితో తుడిచిపెట్టుకొని, సవరించుకొని, క్రాపును ఎడమచేతితో దువ్వి "అధ్యక్షా....

ఆర్యులారా.....అటూ ఇటూచూచి... మన సుప్రసిద్ధ కవి శ్రీ రసమూర్తిగారు కావ్యావిష్కరణకు నన్ను ప్రారంభోపన్యాస మియ్యవలసినదిగా కోరినారు. నేను ఆశ్చర్యమునందు మునిగిపోయినాను. నేనే మిటి? ఇంత ప్రసిద్ధ కవీంద్రుని కావ్యావిష్కరణోత్సవమునందు ప్రారంభోపన్యాసమిచ్చుట మాటలా? అనుకొని ఆశ్చర్యపడ్డాను. కాని నాకు మహానందముకూడా గల్గినది. ఇట్టి కవిచంద్రుని కృతికి ఆవిష్కరణము జరుగుచున్నదని విని నేనెంతో ఉప్పొంగిపోయినాను. ఈ కవి మీద నాకుగల ప్రేమతో, వారి బలవంతముతో నేను ఒప్పుకోక తప్పలేదు. కాస్త మళ్ళీ ఇటూ అటూ చూచి.....పిడికిలిని బుర్రగామూసి నోటిదగ్గర పెట్టుకొనిదగ్గి... ఎడమచేత్తో తల నిమురుకొని...నాకు ఈ కవిగారికి ఎంతో దగ్గరి పరిచయమున్నది. వీరు తరుచు తమ ఇంటికి నన్ను తీసికొని వెళ్ళి. వారి పద్యములను రచనలను నాకు విన్పించుచుండెడివారు. నేను అప్పుడేవీరిని మీద ఎంతో గొప్పకవీంద్రులు కావలసిన వారండి అన్నాను. కాని ఆయన నన్ని ఆనేనేమి కవినండి, నన్ను మించినవారెందరో ఉన్నారు...అనేవారు... నేను ఊర్కోలేదు...పట్టుబట్టి... మీరిట్లనకూడదు... ఏదైనా ఒక కృతి తప్పక రచించండి అన్నాను...నామాటలు కాదనలేక ఆనాటినుండి ఈ"భారతభాగ్యచంద్రోదయము"ను ఈ కృతిని ప్రారంభించి ఎంతో శ్రమించి, రేయింబగళ్ళు తదేక ధ్యానముతో వ్రాసినారు...అని కూర్చున్నారు...

తర్వాత అధ్యక్షులు "ఇప్పుడు మన గౌరవనీయులగు విద్యాశాఖామాత్యులు కావ్యాన్ని ఆవిష్కరిస్తారని" చెప్పినారు.

మంత్రిగారులేచి, చొక్కా చేతులు సవరించుకుని, కళ్ళజోడు సవరించుకొని, మైకుముందుకు వచ్చి దానిని ఆహ్వానించుచున్నాను. కాస్త్రము అంకితము పుచ్చుకొను శ్రీయుత మూర్తండేయులవారిని వేదికపైకి ఆహ్వానించుచున్నాను. శ్రీయుతులు లంబోదరస్వామిగారిని మహేశ్వరప్రసాద్ గారిని వేదికపైకి ఆహ్వానించుచున్నాను. అని ఒక్కొక్కరిని ఆహ్వానించగా ఒక్కొక్కరు వేదిక సలంకరించారు. వేదికపైన వారి కందరికి పెద్ద పెద్ద ఎర్రగులాబి పూలమాలలు వేసినారు. సభలో ఉన్నవారు చప్పట్లు కొట్టుతున్నారు. స్టేజి కన్నులపండుగ